# నీడ

## శ్రీమతి కాటూరి సౌమిత్రి

రైలు పట్టాలమీదుగా నడిచిపోతున్నాడు. ఎక్కడికో ఎందుకో ఎవరికీ తెలియదు. అతనికి ముందు తెలిసేగా ఏడ్చి యితరులకు తెలియటానికి. నడినెత్తిమీద సూర్యుడు కూర్చున్నాడు. సూర్యుడతని నెత్తిపై అగ్నిహోత్రం జల్లుతున్నాడు. అతని నీడ కాళ్ళ సందున తిరుగుతూ అతనినే వెంబడిస్తోంది. స్వేదబిందువు లాతని ముఖాన్నావరించుకొని సూర్యుని కాంతికి మెరుస్తున్నాయి. అతనికి ఎవ్వరో వికటంగా నవ్వినచప్పుడు వినవచ్చింది. ఏమో పోనీలే అనుకుంటూ నిర్లక్ష్య భావంతో బుర్ర వంచుకొని గబగబా నడుస్తున్నాడు. కంకరరాళ్లు అతనికి గుచ్చుకుంటున్నా భావాలను ముందుకు తోసుకుంటూ అడుగులు వేసుకుంటూపోతున్నాడు. ఎందుకోగాని అలా తలెత్తాడు. అల్లంత దూరంలో రైలు సిగ్నల్ కనపడింది. రైలు వచ్చే వేళయింది కాబోలు సిగ్నల్ తల వంచుకొంది. మనస్సు చికాకుగా ఉండేమో మనిషి మాట్లాడే స్థితిలో లేడు. రైలు పట్టాల మధ్యగా వెళ్ళాడు. కంకరరాళ్ళే శయ్యగా అనుకొన్నాడు కాబోలు. పాపం తలను రైలుపట్టాపై పెట్టి కళ్ళు మూచి పడుకున్నాడు. అతని గుండె కొట్టుకోసాగింది. తిరిగి ముందు వినవచ్చిన నవ్వే వినవచ్చింది. అతని కన్నులు దేనికో వెతికాయి. తలకాయ వంచుకున్న సిగ్నలు అడిగింది ఎందుకిలా పడుకున్నావని. అది నా యిష్టం నీ వెవ్వరు-అంది మనసు.

"సరేలేగాని ఎందుకు పడుకున్నావా అని అడిగాను తప్పా?" అంది సిగ్నల్. "నీ వడిగింది తప్పని అన్నాను!"

"మరి యిలా నామీద విరుచుకుపడతావెందుకని?"

"విరుచుకు పడ్డానా? ఎంతమాట! నీ ప్రశ్నకు సమాధానమివ్వాలంటే గడిచిన గాథను నెమరు వేయాలి. నెమరు వేస్తే నా హృదయం ఎంతో పరితపిస్తుంది. ఇంకా నా హృదయంలో అగ్నిపర్వతాలు బ్రద్దలు కావడం నేను సహించలేను. అందుకే నీ ప్రశ్నకు సమాధానమివ్వలేక పోయాను!"

"మరి యిచట పడుకున్నావెందుకు? మీ అమ్మ ఒడిలో పడుకోరాదూ?"

"నేను మాయమ్మ ఒడిలో పడుకోలేను. మా తల్లికి నా ముఖం చూపించదలచుకోలేదు. ఏమని చూపించేది? అలాంటప్పుడు నేను నా అమ్మ ఒడిలో ఎలా పడుకోగలను? మాతృదేవత ఒడిలో నాకు స్థానం లేదు. మృత్యుదేవత ఒడిలో నాకు కావలసినంత స్థానముంది! ఆహ్వానిస్తున్న మృత్యుదేవత ఒడిలోకి జారుకుంటున్నాను. చచ్చేముందు ప్రశాంతంగా కాలం గడుపుదామని అనుకుంటున్నాను. దయచేసి యింక నాతో మాట్లాడ"కంది మనసు.

అతని రెండు కన్నులనుండి వేడినీటి బాష్పాలు రాలాయి.

ప్రక్కన ఎవరో ఏడుస్తున్నట్లు అతనికి వినిపించింది. ప్రక్కకు తిరిగి చూచాడు

వెక్కి వెక్కి ఏడుపు యింకా సాగింది.

"ఎవరూ?" అని ఎవరితోనో [illegible]ంది మనసు.

"నేనే" అని గద్గదకంఠంతో పలికింది అదృశ్యవాణి.

"నీవా! ఎవరా నీవు అని" అడిగింది మని.

"నీవు పడుకున్న శయ్యలోనే నీకు దరిగా శయనించిన నీ నీడను."

"నా నీడవా! పోతే నావద్ద కెందుకొచ్చావు? ఏం పని?"

"నే నిప్పుడే రాలేదు. నీవు పుట్టినప్పటి నుండి నీవద్దే ఉంటూవచ్చాను."

"ఇప్పుడుమాత్రం నావద్ద ఉండకు పదు."

"అలా అసంభవం."

"ఏం?"

"ఏమీ లేదు. ఎల్లప్పుడూ నేను నీ వద్ద వుండవలసినదే. నీ కష్టసుఖాలలో సగభాగము పంచుకోవలసినదే"

"అలా వీల్లేదు. నా కష్టసుఖాలు పంచుకోడానికి నీ వెవరివి?"

"నేను నీ నీడనన్నానుగా! నీ వెందుకిలాగ ఏడుస్తున్నావు? నీకు కలిగిన కష్టమేమిటి?"

"నాకు కలిగిన కష్టం చాలా గొప్పది. నా జీవితం యీనాడు పతనం కాబోతున్నది. నే నాశించిన ఆశయాలు అణగిపోతున్నాయి. ఊహల కీల్లలో నే నిర్మించిన దివ్యసుందరమైన ఆశాసౌధం కూలిపోతున్నది."

"నీ జీవితాశయాలను నీ చేతులతోనే పెళ్ళగించుకుంటూ హృదయవేదనతో క్రుంగిపోతున్నావు. కొలది నిముషములలోనే మన మీ ప్రపంచముతో సంబంధము లేకుండ అంత వాయువులో లీనమైపోతున్నాము. మన మీ

## మరో మార్గం

★

చాలాకాలంవరకూ కలుసుకోని యిద్దరు మిత్రులు తలవని తలంపుగా కలుసుకొన్నారు. ఒకడు రెండవవానిని యిలా అడిగాడు:

"ఎలా వుంది వ్యాపారం?"

"నువ్వు వినలేదా? నా సర్వస్వం క్రింద టోకాది నాశనమయింది." నా కొంపే కాలిపోయింది. ఇంతకూ నేను భీమా చేయనే లేదు." అన్నాడు రెండవ ఆసామీ.

అయ్యో పాపం! నీ భార్య కులాసేనా?"

"పోయింది! ఒకకాగు దాని ప్రాణం తీసింది" అన్నాడు విచారంగా."


"ఓ—అలాగా—పాపం! పిల్లలు కులాసాగా వున్నట్టేనా?"

"అబ్బే, అది మరీ బాగు లేదు. మా వాడు జైల్లో పడ్డాడు."

స్నేహితుని వృత్తాంతానికి వృద్దేశ్యంతో మొదటి ఆసామీ తిరిగి యిలా అన్నాడు:

"బాగానే వుంది! ఇంతకీ నీ పనెలా వుంది?"

"ఓ! క్షేమంగ్గా వుంది. నేనో కొత్త మార్గం పట్టాను. నే నిప్పుడు అదృష్ట కవచాలు అమ్ముతున్నాను" అన్నాడు రెండవ ఆసామీ.



# అధ్యయనమే ధ్యేయం

ఫోటో: శ్రీ జి. కోచ్. మోహనరావు

జీవితములో నూతనాభిరుచులను చవిచూడలేక పోయాము. మున్ముందు నీ వెన్నో జీవిత సుఖ స్వప్నాలను చవిచూస్తూ స్వేచ్ఛా విహంగమై సంచరిస్తావని అనుకున్నాను. తీయని కలలెన్నో కంటూ ఆ శుభ సన్నివేశాలను ఎప్పుడు చవి చూస్తావా యని ఉవ్విళ్ళూరే నీ మనః కాంక్షలను అణచివేస్తున్నావు. జీవితములో మనమెన్నో కష్టసుఖాలను ఎదుర్కొంటూ పోవాలి. అరటిపండు తొక్క తొక్కి జారి పడగానే జీవితముపై విరక్తి కలిగి యిలా నీ జీవితాన్ని విధ్వంసము చేసుకుంటావని ఎన్నడూ అనుకోలేదు! నీ వెప్పుడు కార్చిన కన్నీటి చుక్కలు నా మేను జలదరింప జేశాయి. నీతో పాటు నేనుకూడ మృత్యు ముఖానికి పోతున్నానని భయమేసి యిలా ఘోషిస్తున్నాను. నాకు మృత్యుముఖమునకు పోవడానికి మనస్కరించడము. నీ ప్రవర్తన మారిస్తే నా హృదయం శోకపూరితమై పోతుంది. కష్టాల నెదుర్కొనలేక తన జీవితమును తన చేతులతోనే నాశనం చేసుకొనే మానవుడూ ఒక మానవుడా!"

"నీవు నన్నిలా నిందించడంలో నీ ముఖ్యోద్దేశ మేమిటి?"

"ఏమీ లేదు. నీ వీ ప్రయత్నాన్ని విరమించుకోవాలని!"

"విరమించుకోని......"

"ఎప్పటిలాగే నీ జీవితాన్ని సుఖశాంతంగా గడపుకోవాలని ప్రయత్నించాలని."

"ఇప్పుడు నన్నేమి చేయమంటావు?"

"ఏమీ లేదు. నీవు విధివ్రాతను చెరపలేవు. విధివ్రాతను తలయొగ్గుట నీ విధి. ఇకనుంచే నీ జీవిత లోకంలో తిరిగి ప్రవేశించాలని నే విన్నవిస్తున్నాను."

"వెళ్ళక తప్పదా?"

"తప్పదని అనుకోవద్దు. అదిగో మా రైలుబండి వచ్చేస్తున్నది. త్వరపడు. లే."

"ఆ...."

"లే త్వరగా లేచి అవతలికి వెళ్ళిపో."

అతను రైలు పట్టాలనుదాటి యివతలకు వచ్చేశాడు. రైలు యింజను పెద్ద కూత వేస్తుంటూ పెద్ద అట్టహాసంతో విజయభేరి మ్రోగించుకుంటూ పరుగెత్తింది ... పట్టాల మీదుగా పరుగెత్తే రైలు చక్రాలను చూస్తూ అతని కండ్లు గిర్రున తిరిగాయి. రైలు వెళ్ళిపోయింది. సిగ్నల్ తల ఎత్తింది. "పోతున్నానా నాయనా! హాయిగా నీ యింట్లోనే కలిగినా గంజినైనా త్రాగి సుఖ జీవనం గడుపు! చూడు నేను యీ పాపాలు రైలుకే తలను వంచాను. అది వెళ్ళిపోగానే ఎలా తలయెత్తానో. ఇది నా విద్యుక్తధర్మం. నీవు కూడ నీ విద్యుక్తధర్మాన్ని నెరవేర్చుకో" అంటూ చిరునవ్వుతో అతనిని సాగనంపింది సిగ్నల్.

అతనికి దారిలోనే పోస్టుమాన్ కవరు అందిచ్చాడు.

త్వరత్వరగా యింట్లోకి ప్రవేశించగానే అతని కన్నులు తల్లిని గాలించాయి. తల్లి వంటింట్లో పని చేస్తుందని తెలుసుకొని తల్లి వద్దకు పరుగెత్తాడు.

"అమ్మా!" అంటూ సంతోషంగా పిలిచాడు.

తల్లి మనసులో ఏదో మెఱుపు మెరిసినట్లనిపించింది. "ఏం నాయనా" అంది.

"నా కుద్యోగం దొరికిందమ్మా!"

"ఆ ...నిజంగా నా నాయనా!"

"ఔనమ్మా! నిజంగానే. ఇంక మనకు పస్తులు పండే అవసరముండదు. హాయిగా జీవితయాత్ర గడుపవచ్చు."

"రాధా, రాధా!"

"ఏమండీ."

"నా కుద్యోగం దొరికింది."

"ఆ....నిజంగా నాండీ!"

"ఔను."

రాధ కన్నుల నుండి రెండు సంతోష బాష్పాలు రాలిపడ్డై. అస్తమించే సూర్యుని కాంతిలోని నీడ నీటిని ముంచి ఆనందంతో ఒక చిరునవ్వు విసరింది. ★